## మళ్లా గొడవలు మొదలైతయ్



హనుమకొండ : కాంగ్రేసోళ్లు వత్తే మళ్లా గొడవలు మొదలైతయ్. ధరణి తీసేసి, కౌలు చట్టం తెచ్చి అసలు రైతు, కౌలు రైతుల మధ్య గొడవలు పెట్టించేటట్టు ఉన్నారు. ధరణి వచ్చినప్పటి నుంచే లొల్లులు బంద్దైనయ్.. అంతకు ముందు భూమిని మార్చుకోవాలంటే ఎన్నో తిప్పలు పడేది. పైసలు ముట్టచెప్పితేనే పని అయ్యేది. ఇపుడు ఎవ్వరితో పని లేదు.. అరగంటలోపు రిజిస్ట్రేషన్ అయితాంది. పత్రాలు చేతికి అందుతున్నాయి. కాంగ్రేసేళ్లు వాళ్ల కోసమే ధరణి తీసివేత్తాం అంటున్నారు. దాన్ని తీసేస్తే మళ్లా పాత రోజులు వస్తాయి. అందుకే ధరణి ఉండాల్సిందే.. తిన్న అలవాటు ఎక్కడ పోతది కాంగ్రేసోళ్లకు.. అందుకే ధరణి తీసివేసి మళ్లా లంచాలు స్టాట్ చేయాలని చూస్తున్నారు.

**- పోతురెడ్డి నీలావతి, కాపువాడ, హనుమకొండ**

## మూడు గంటల కరెంటుతో మూల కూడా తడవదు..



న్యాశాయంపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినాక 24 గంటల కరెంటుతో ఎలాంటి రంది లేకుండా పంటలకు నీరు ఇస్తున్నాం. గత ప్రభుత్వాలు ఇచ్చిన వచ్చిరాని కరెంటుతో ఎన్నో తిప్పలు పడ్డాం. కరెంటు ఎప్పుడు వస్తుంతో తెల్వక మోటర్ల దగ్గర పడుకొని రాత్రి పగలు కాపలా కాస్తూ పొలాలకు నీరు పెట్టినం. తెలంగాణ ప్రభుత్వం వచ్చినాక ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండిస్తున్నాం. ప్రస్తుతం రైతులు సంతోషంగా ఉన్నరు. కాంగ్రేసోళ్ల మూడు గంటల కరెంటు మాకద్దు. ఆ మూడు గంటల కరెంటుతో పొలం మూల కుడా తడవదు. రైతుల కష్టాలు తీర్చే ప్రభుత్వానికే మేము మద్దతిస్తాం.

**- వేల్పుల సందీప్, న్యాశాయంపేట**



## బీఆర్ఎస్‌లో చేరిన వారికి అండగా ఉంటాం

### జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులతో దాస్యం విజయ్‌భాస్కర్

కాజీపేట, నవంబర్ 23 : బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ రాజకీయంగా అండగా ఉంటామని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం సాయంత్రం పట్టణానికి చెందిన బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు ఉడుతల బాబురావు, మోడెం సదానందం తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయ్‌భాస్కర్ వారిని పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, దాస్యం వినయ్‌భాస్కర్ పేద ప్రజలకు అండగా ఉంటున్నందుకు ఆకర్షితులై అందరూ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పశ్చిమ అభ్యర్థి వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దుంపెల్లి రఘు పాల్గొన్నారు.

## పొరపాట్లు లేకుండా చూసుకోవాలి : కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 23 : పోలింగ్ రోజు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. హనుమకొండలోని చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఓపీవోలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ సందర్శించారు. అనంతరం అక్కడే ఏర్పాటు ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను గురించి డీఈవో అబ్దుల్ హై, నోడల్ అధికారి సురేశ్, తహసీల్దార్ బావుసింగ్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా, సులక్ష్య సేవా సమితి చేపట్టిన ఓటరు అవగాహన సదస్సు 'జాగో ఓటర్ జాగో'కు సంబంధించిన కరపత్రం, పోస్టర్లను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మండువ సంతోష్ మాట్లాడుతూ 26న పబ్లిక్ గార్డెన్ టౌన్‌హాల్‌లో అవగాహన కార్యక్రమం ఉంటుందని కోరారు.

## ఓటు హక్కుపై ఎల్బీ విద్యార్థుల 'ఫ్లాష్ మాబ్'



ఫ్లాష్‌మాబ్ చేస్తున్న ఎల్బీ కాలేజీ విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 23 : ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఎల్బీ కాలేజీ విద్యార్థులు ములుగురోడ్డు జంక్షన్‌లో గురువారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్లు, స్వీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ, వరంగల్ డీఎస్పీ బోజరాజు, డీఈఐఈ భూపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ రాఘవేందర్‌రెడ్డి, హింగె రాజేశ్వర్‌రావు, ఉమ్మగోని శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

హనుమకొండ, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గావాండే అధికారులకు సూచించారు. గురువారం నిట్‌లో ఎన్నికల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చును పరిశీలించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీసీవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆదాయపన్ను శాఖాధికారి చక్రధర్ పాల్గొన్నారు. కాగా, పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని కాజీపేట డీజిల్ కాలనీ, సీఎస్ఆర్ గార్డెన్ వద్ద గల చెక్ పోస్టులను రాహుల్ పంజాబ్రావ్ గావాండే తనిఖీ చేసిన ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఉద్యమ ద్రోహి వైపు ఉంటారా ?

# ఉద్యమకారుడి వైపు ఉంటారా?

- సంక్షేమ పథకాలు కావాలంటే కేసీఆర్ రావాలే
- ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్
- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో వెయ్యి మంది చేరిక



కార్యక్రమంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, నవంబర్ 23 : తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి పేల్చిన ఉద్యమ ద్రోహి వైపు ఉంటారో.., ఉద్యమకారుడైన తన వైపు ఉంటారో మీరే తేల్చుకోవాలని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా గౌడ సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వరంలో వెయ్యి మంది బీఆర్ఎస్‌లో చేరారు. బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిర్ర రాజు ఆధ్వర్యంలో బీసీ నాయకులు పార్టీలో చేరగా వారికి దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2009లో తెలంగాణ రాష్ట్ర సాధనలో ఏకైక ఎమ్మెల్యేగా ముందుండి ఉద్యమంలో పని చేశానని తెలిపారు. దీంతో అప్పటి పాలకవర్గం తన ఇంటిని కూడా ధ్వంసం చేసిందన్నారు. నియోజకవర్గంలో 19 బీసీ కులాలకు భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. బీసీల కోసం న్యూశాయంపేటలో పూలే భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు బీసీలకు ఏమీ చేయలేదన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే కేసీఆర్‌ను గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ సహకారంతో ట్రైసిటీలో ఆరు ఐటీ కంపెనీలను ప్రారంభించామని తెలిపారు. వారికి స్కిల్ డెవలప్మెంట్ కింద నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చు ఆనందం, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పులి మోహన్ గౌడ్, అరుంధతి, రమేశ్ గౌడ్, మోహన్, భానుప్రకాశ్, అనిల్, బండి నారాయణ, ఆరెల్లి ధనుంజయ్, అంబీర్ శ్రీకాంత్, మోటపోతుల రాజ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్‌తో పాటు తదితరులు పార్టీలో చేరారు. నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్ సభాధ్యక్షత వహించగా నాయకులు విద్యాసాగర్, వినోద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**మున్నూరుకాపులకు అండగా ఉంటా**

హనుమకొండ చౌరస్తా : మున్నూరు కాపులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 10వ డివిజన్ పద్మాక్షిరోడ్డులోని రాతి దర్వాజా దగ్గర గల మున్నూరుకాపు సంఘం భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ గెలుపు కోసం కృషి చేస్తామని సంఘం నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, మున్నూరుకాపు పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, పూజారి సత్యనారాయణ, కొండ శ్రీనివాస్, నాయన సరస్వతి, వెంకటేశ్వర్లు, విజయ పాల్గొన్నారు.

# దాస్యం వినయ్‌భాస్కర్‌కు మరో అవకాశం ఇవ్వాలి

హనుమకొండ, నవంబర్ 23: పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మరో అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం నగరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 59వ డివిజన్ ఎక్సైజ్ కాలనీలో అపార్ట్‌మెంట్లలో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతీ భాస్కర్ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే 57వ డివిజన్‌లో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి సతీమణి మర్రి నీరజ ఆధ్వర్యంలో, 30వ డివిజన్‌లో అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి, మర్రి యాదవరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

**8వ డివిజన్‌లో..**

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ 8వ డివిజన్‌లో చీఫ్ విప్ సతీమణి రేవతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ బొట్టుపెడుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అర్బన్ ప్రధాన కార్యదర్శి రుద్రోజు సంపత్ కారు బొమ్మను రేవతికి బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి నలుబోలు సతీశ్, సరళ, కార్తీక్, కూచన సునీల్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, పులి విక్రమ్ పాల్గొన్నారు.

### నగరంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

**కాజీపేటలో..**

కాజీపేట : కాజీపేట 47, 48, 62వ డివిజన్లలోని బీఆర్ఎస్ బూత్‌ల కన్వీనర్లు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో గబ్బెట శ్రీనివాస్, మర్యాల కృష్ణ, ఇన్‌చార్జి బోడ దశరథం, హరనాథ్, పాము రాజేశ్, యుగేందర్, అంబాల రమేశ్, మైలారం శంకర్, పోతుల సాంబయ్య, రాజ్‌కుమార్, శ్రీకాంత్, యాదగిరి, కుమారస్వామి, నర్సింగరావు, రాజేందర్, మాలతి, విజయ, కాంపెల్లి లక్ష్మణ్, శరత్, విజయ్, కరుణ్, హేమంత్, రాజు పాల్గొన్నారు.




హనుమకొండ : అపార్ట్‌మెంట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం రేవతీ భాస్కర్

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : గ్రేటర్ 29వ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచర్ల రాము ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, నాయకులు గట్టు చందుగౌడ్, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, వాడికల నాగరాజు, తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ చౌరస్తా : 8వ డివిజన్‌లో రేవతికి కారు బొమ్మను అందజేస్తున్న రుద్రోజు సంపత్



కాజీపేట : పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గిర్మాజీపేట : ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకుడు రాచర్ల రాము